సంపుటి :02 సంచిక :225 పేజీలు :06 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com Voice of the people

మంగళవారం 04, నవంబర్ 2025



## తిరస్కరించకుండా కొనాలి

- పత్తి రైతులకు ఇబ్బంది కలగొద్దు
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

05



# పసిమొగ్గల భద్రత మన బాధ్యత !

## ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న 'పోక్సో' కేసులు

నాలుగేళ్ల బాలికపై 16 ఏళ్ల బాలుడు లైంగిక దాడికి యత్నించిన ఘటన తాజాగా వరంగల్ జిల్లా ఖానాపురంలో వెలుగుచూసింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి బాధితురాలిని వైద్య పరీక్షల కోసం నర్సంపేట సర్కార్ ఆస్పత్రికి తరలించారు. నిందితుడు అంగన్వాడీ టీచర్ కుమారుడేనని విచారణలో వెల్లడైంది.

వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేటకు చెందిన యాకుబ్ పాషా కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని ఓ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. యాకుబ్ పాషా పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల ఫొటోలు తీసి, వాటిని మార్ఫింగ్ చేసి విద్యార్థినులను బెదిరించాడు. వారితో అసభ్యంగా ప్రవర్తించాడు. లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు.

మే నెలలో చింతగట్టు సమీపంలో ఓ బాలిక రోడ్డు నడుచుకుంటూ వెళ్తుండగా, డెలివరీ బాయ్ ఆమెను వెంబండించాడు. మాయమాటలు చెప్పి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తన తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.. ఇలా ఉమ్మడి జిల్లాలో నిత్యం ఏదోఒక చోట పిల్లలపై లైంగిక దాడులు, లైంగిక వేధింపులు జరుగుతున్నాయి. తల్లిదండ్రులు, స్కూలు యాజమాన్యాలు అప్రమత్తమై వాటిని అరికట్టేందుకు సమగ్రమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పోలీసులు, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు మరింత ఎక్కువగా పిల్లలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

- అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

- ఖానాపురం మండలంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో నాలుగేళ్ల చిన్నారిపై బాలుడి అఘాయిత్యం
- చింతగట్టులో బాలికపై డెలివరీ బాయ్ లైంగికదాడి
- సుబేదారిలో పొరిగింటి చిన్నారిపై లైంగికదాడికి యత్నం
- తల్లిదండ్రులు, టీచర్లు, స్కూల్ యజమానులూ తస్మాత్ జాగ్రత్త !
- పిల్లలను మేల్కొల్పండి.. 'బ్యాడ్‌టచ్'పై అవగాహన కల్పించండి..

02



రేవు మల్లంపల్లి కెనాల్ వద్ద

## ఎన్ హెచ్ రోడ్డు మూసివేత


- ములుగు నుంచి వచ్చే భారీ వాహనాలు అబ్బాపూర్ మీదుగా చిన్న వాహనాలు భూపాల్ నగర్ మీదుగా వెళ్లాలి
- హనుమకొండ నుంచి వచ్చే భారీ వాహనాలు వయా పరకాల, చిన్న వాహనాలు శ్రీనగర్ మీదుగా రావాలి
- ఎన్ హెచ్ ఏఈ చైతన్య

03

## మళ్లీ వర్షాలు

- వరంగల్ నగరంలో కుండపోత
- బుధ, గురువారాల్లోనూ వర్ష సూచన
- హైదరాబాద్ వాతావరణశాఖ హెచ్చరికలు

05






## మహా రుద్రయాగం విజయవంతానికి
# ప్రత్యేక పూజలు



అక్షర దర్బార్, పరకాల: పరకాల శ్రీ కుంకుమేశ్వర స్వామి ఆలయంలో నవంబర్ 17న జరగనున్న కార్తీక మాస మహా రుద్రయాగం విజయవంతంగా సాగాలని కోరుతూ సకల దేవతల అనుగ్రహ పూజను సోమవారం నిర్వహించారు.కార్తీక మాస మహా రుద్రయాగ సమితి, కుంకుమేశ్వర స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పరకాల పట్టణంలోని వివిధ దేవాలయాలను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాగం విజయవంతం కావాలని భక్తిపూర్వకంగా ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజేశ్వరరావు, తోట రవి, గోవింద సంధ్యా సత్య నారాయణ, మహా రుద్రయాగ సమితి అధ్యక్షుడు ఎర్ర లక్ష్మణ్, కన్వీనర్ గండే రవి, కో-కన్వీనర్ ఆముదాలపల్లి అశోక్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## నల్లబెల్లిలో సమస్యలు
# పరిష్కరించండి



అక్షర దర్బార్, నల్లబెల్లి : నల్లబెల్లి మండల కేంద్రంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మండల కేంద్రంలో పర్యటించాలని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి కోరారు. డ్రైనేజీ వ్యవస్థ దెబ్బతినడం, అంతర్గత రోడ్లు చిన్నగా ఉండడం, విద్యుత్ స్తంభాలు రోడ్డు మధ్యలో ఉండడం, సంతకు ప్రత్యేక స్థలం లేకపోవడం వంటి సమస్యలను గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సంతను రోడ్డు పక్కన కాకుండా ప్రత్యేక ప్రదేశంలో ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ కార్యాలయాల వద్ద సీసీ రోడ్లు వేయాలని కోరారు. అలాగే బీసీ చేతి వృత్తిదారుల కోసం 50 వ్యాపార కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సమావేశంలో క్రాంతికుమార్, మామిండ్ల అయిలయ్య, ఎండీ నన్నేసాహేబ్ పాల్గొన్నారు.



## పసిమొగ్గల భద్రత
# మన బాధ్యత !

- ఉమ్మడి జిల్లాలో పెరుగుతున్న 'పోక్సో' కేసులు
- ఖానాపురం మండలంలోని ఓ అంగన్ వాడీ కేంద్రంలో నాలుగేళ్ల చిన్నారిపై బాలుడి అఘాయిత్యం
- చింతగట్టులో బాలికపై డెలివరీ బాయ్ లైంగికదాడి
- సుబేదారిలో పొరిగింటి చిన్నారిపై లైంగికదాడికి యత్నం
- తల్లిదండ్రులు, టీచర్లు, స్కూల్ యజమానులూ తస్మాత్ జాగ్రత్త !
- పిల్లలను మేల్కొల్పండి.. 'బ్యాడ్ టచ్'పై అవగాహన కల్పించండి..



అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: ఉమ్మడి జిల్లాలో పోక్సో కేసులు యేటికేడు పెరుగుతున్నాయి. ఈనేపథ్యంలో పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థుల తల్లిదండ్రులు అప్రమత్తం కావాలి. గుడ్ టచ్ అంటే పిల్లలకు భద్రత, ప్రేమ కలిగించే స్పర్శ. ఉదాహరణకు తల్లిదండ్రులు కౌగిలించుకోవడం, తలపై ప్రేమగా నిమరడం, స్నేహితులు చేతులు చరచుకుని సంతోషాన్నిపంచుకుకోవడం. బ్యాడ్ టచ్ అంటే పిల్లలకు అసౌకర్యాన్నీ, భయాన్ని, ఆందోళనను కలిగించే స్పర్శ. ఎవరైనా ప్రైవేట్ అవయవాలను తాకినా, వాటిని చూడాలని బలవంతం చేసినా బ్యాడ్ టచ్ అని భావించాలి. ఆ పని చేసి, దానిని రహస్యంగా ఉంచమని చెప్పినా, లేదా ఏదైనా బహుమతి ఇచ్చి కప్పిపుచ్చాలని చూసినా.. బాధితులు వెంటనే తల్లిదండ్రులకు తెలియజేయాలి. ఇలాంటి సంజ్ఞలు గుర్తిస్తే వెంటనే 'నో' అని గట్టిగా అరచి చెప్పాలి. పక్కనే ఎవరైనా ఉంటే వారి సాయం కోరాలి. లేదా ఆ ప్రదేశం నుంచి పరుగులు పెట్టాలి. పిల్లలకు తల్లిదండ్రులు అధిక స్వేచ్ఛ ఇవ్వొద్దు. వారికి గుడ్ ట, బ్యాడ్ టచ్పు అవగాహన కల్పించాలి. వారు చేస్తున్న పనులపై నిఘా ఉంచాలి. పిల్ల న ఒంటరిగా ఉంచొద్దు. తప్పనిసరి పరిస్థితుల్లో అయితే నానమ్మ, అమ్మమ్మ, అత్త వద్ద మాత్రమే వదిలి వెళ్లాలి. లైంగిక వేధింపులకు గురవుతున్నామని గుర్తించేందుకు తల్లిదండ్రులు, టీచర్లు తప్పనిసరిగా పిల్లలకు మంచి స్పర్శ (గుడ్ టచ్), చెడు స్పర్శ (బ్యాడ్ టచ్) గురించి అవగాహన కల్పించాలి.

### - తల్లిదండ్రులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు

పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి. తమ పిల్లలకు రక్షణ కల్పించడం తమ బాధ్యత అని తెలుసుకోవాలి. ముందుగా పిల్లలతో స్నేహపూర్వక మెలగాలి. తమతో ఏ విషయమైనా స్వేచ్ఛగా పంచుకోవచ్చనే నమ్మకాన్ని కల్పించాలి. పిల్లలు అకస్మాత్తుగా మౌనంగా దాల్చినా, ఒంటరిగా ఉండేందుకు యత్నిస్తున్నా, చురుగ్గా లేకపోయినా తల్లిదండ్రులు గమనించాలి. వారి నుంచి సమాచారం రాబట్టేందుకు ప్రేమగా ప్రశ్నలు అడగాలి. వారి శరీర భాగాల గురించి, ప్రైవేట్ భాగాల గురించి వైద్యుడు, తల్లిదండ్రులు తప్ప మరెవరూ తాకకూడదని, వారికి హక్కు ఉందని వారికి చిన్నప్పటి నుంచే నేర్పాలి. పిల్లలను ఎవరైనా ఒంటరి ప్రదేశాలకు తీసుకెళ్లాలని ప్రయత్నించినా, రహస్యాలు పాటించాలని చెప్పినా, తల్లిదండ్రులకు చెప్పొద్దని బెదిరించినా వెంటనే మీకు తెలియజేయాలని పదే పదే చెప్పాలి. స్కూల్ యాజమాన్యాలు పాఠశాలల్లో 'బాలికా సాధికారత క్లబ్‌లు' ఏర్పాటు చేయాలి. ఫిర్యాదు పెట్టెలు ఉంచడం వంటి చర్యలు తీసుకోవాలి. పిల్లల భద్రత కోసం ఎవరైనా 1098 (చైల్డ్ హెల్ప్‌లైన్), 100 (పోలీస్), 181 (మహిళా హెల్ప్‌లైన్) అనే టోల్ ఫ్రీ నంబర్లను సంప్రదించవచ్చు. లైంగికదాడులు, వేధింపులకు పాల్పడుతున్న వారిలో 60శాతానికి పైగా నిందితులు దగ్గరివారు, బంధువులే ఉంటున్నారు కాబట్టి... తల్లిదండ్రులు పిల్లల పట్ల మరింత శ్రద్ధ తీసుకోవాలి.

### - శిక్షలు కఠినతరం

బాలికలు, చిన్నారులపై లైంగిక దాడులు, వేధింపులకు పాల్పడే నిందితులకు పోక్సో చట్టం ప్రకారం న్యాయస్థానాలు కఠినమైన శిక్షలను విధిస్తాయి. చట్టం 18 ఏళ్ల లోపు పిల్లలందరికీ లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తుంది. లైంగిక దాడి పాల్పడిన నిందితులకు కోర్టు కనీసం ఏడేళ్ల జైలు శిక్ష నుంచి తీవ్రతను బట్టి జీవిత ఖైదు వరకువిధించే అవకాశం ఉంది. కొన్ని తీవ్రమైన కేసుల్లో మరణ శిక్ష కూడా విధించే అవకాశం ఉంది. పిల్లల ప్రైవేట్ భాగాలను తాకడం, అసభ్యకరంగా చూడటం వంటివి లైంగిక వేధింపుల కిందకు వస్తాయి. కోర్టు నిందితులకు కనీసం మూడేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది. తీవ్రత ఉంటే శిక్ష మరింత పెరుగుతుంది. పిల్లల పోర్నోగ్రఫీ చూడటం, లేదా పోర్నోగ్రఫీకి పిల్లలను వినియోగిస్తే నిందితులకు కనీసం ఐదేళ్ల జైలు శిక్ష ఉంటుంది. ఇలాంటి కేసులు ప్రత్యేక కోర్టుల్లో విచారణ జరుగుతుంది.

- నాలుగేళ్ల బాలికపై 16 ఏళ్ల బాలుడు లైంగిక దాడికి యత్నించిన ఘటన తాజాగా వరంగల్ జిల్లా ఖానాపురంలో వెలుగుచూసింది. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి బాధితురాలిని వైద్య పరీక్షల కోసం నర్సంపేట సర్కార్ ఆస్పత్రికి తరలించారు. నిందితుడు అంగన్వాడీ టీచర్ కుమారుడేనని విచారణలో వెల్లడైంది.
- వరంగల్ జిల్లా గీసుకొండ మండలం శాయంపేటకు చెందిన యాకుబ్ పాషా కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని ఓ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అటెండర్ గా పనిచేస్తున్నాడు. యాకుబ్ పాషా పాఠశాలలో చదువుతున్న విద్యార్థినుల ఫొటోలు తీసి, వాటిని మార్ఫింగ్ చేసి విద్యార్థినులను బెదిరించాడు. వారితో అసభ్యంగా ప్రవర్తించాడు. లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు.
- నాలుగు నెలల కిందట హనుమకొండ సుబేదారి ఠాణా పరిధిలో అద్దె ఇంట్లో నివసిస్తున్న ఓ యువకుడు పక్కనున్న ఇంట్లోని ఓ బాలికకు మాయమాటలు చెప్పి లైంగికదాడికి యత్నించాడు. బాలిక తప్పించుకుని తల్లిదండ్రులకు తెలపడంతో వారు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.
- మే నెలలో చింతగట్టు సమీపంలో ఓ బాలిక రోడ్డు నడుచుకుంటూ వెళ్తుండగా, డెలివరీ బాయ్ ఆమెను వెంబండించాడు. మాయమాటలు చెప్పి ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తన తల్లిదండ్రులకు చెప్పడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు.. ఇలా ఉమ్మడి జిల్లాలో నిత్యం ఏదోఒక చోట పిల్లలపై లైంగిక దాడులు, లైంగిక వేధింపులు జరుగుతున్నాయి. తల్లిదండ్రులు, స్కూలు యాజమాన్యాలు అప్రమత్తమై వాటిని అరికట్టేందుకు సమగ్రమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పోలీసులు, మహిళా శిశు సంక్షేమశాఖ అధికారులు మరింత ఎక్కువగా పిల్లలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.

## మృతురాలి కుటుంబానికి బీఆర్ఎస్ నేతల పరామర్శ



అక్షర దర్బార్, చెన్నారావుపేట : లింగాపురం గ్రామ మాజీ ఎంపీటీసీ పసునూటి రమేష్ తల్లి పసునూటి లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాల వెంకన్న మంగళవారం పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్, ఉపాధ్యక్షుడు చెరుకుపల్లి విజేందర్, నామిండ్ల సురేష్, మాజీ ఎంపీటీసీలు ధరావత్ శ్రీను, పరకాల రాజన్న, మహేందర్, కేశవ రెడ్డి, కుమారస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు శంకర, అజ్మీర రాములు, సీనియర్ నాయకులు పుట్ట భద్రయ్య, మైదం లక్ష్మణ్, వరగంటికట్టయ్య, తాళ్లపల్లి కటయ్య పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సేవలకు ఏడాది పొడిగింపు

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : రాష్ట్రంలోని 1037 మంది ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల సేవలను మరో ఏడాది పాటు పొడిగిస్తూ ప్రభుత్వం జీవో నం.1592ను విడుదల చేసింది. పంచాయతీ రాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి సంవత్సరం రిన్యువల్ పద్ధతిలో రూ.19,500 వేతనంతో వీరిని కొనసాగిస్తోందని తెలిపింది. అయితే ఏజెన్సీ ద్వారా రూ.4 వేల వరకు కటింగ్ జరుగుతుండటంతో, చేతికి రూ.14,500 మాత్రమే వస్తోందని కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేశారు. భూపాలపల్లి మండలంలో 28 మంది, మొగుళ్లపల్లి మండలంలో నలుగురు పంచాయతీ కార్యదర్శులుగా పనిచేస్తున్నారు.

## అజారుద్దీన్ కు మైనార్టీ సంక్షేమ శాఖ

### - పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖ కూడా..
### - అధికారికంగా ప్రకటించిన రాష్ట్రప్రభుత్వం

అక్షరదర్బార్, హైదరాబాద్: ఇటీవల మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మహ్మద్ అజారుద్దీన్‌కు తెలంగాణ ప్రభుత్వం శాఖలను మంగళవారం కేటాయించింది. ఆయనకు మైనార్టీ సంక్షేమశాఖ, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ శాఖలను కేటాయించింది. బీఆర్ఎస్ హయాంలో మైనార్టీ సంక్షేమశాఖను ఉప ముఖ్యమంత్రి హోదా, హోం మంత్రిలో మహమూద్ అలీ నిర్వహించారు. దీంతో ఈ ప్రభుత్వం కూడా అదే సంప్రదాయాన్ని అవలంబిస్తున్నది. అయితే.. ముందు అజారుద్దీన్‌కు హోంశాఖ కేటాయిస్తారని ఊహాగానాలు వినిపించాయి. వాటన్నింటికీ ఫుల్‌స్టాప్ పెడుతూ రాష్ట్రప్రభుత్వం ఆయనకు మైనార్టీ వెల్ఫేర్ సంక్షేమం, పబ్లిక్ ఎంటర్ ప్రైజెస్ శాఖలను ప్రభుత్వం ఆయనకు కేటాయించింది.

# ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

**బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**

అక్షరదర్బార్, నర్సంపేట: విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అసెంబ్లీలో ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆయన విమర్శించారు. విద్యార్థులు ప్రభుత్వ ఉపకార వేతనాలపై ఆధారపడి చదువుతున్నందున వారి భవిష్యత్తు దెబ్బతింటుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌కు బీసీ సంక్షేమ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుందని డ్యాగల శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో కడారి సురేష్ యాదవ్, బోనగాని రవీందర్, మద్దెల శ్యామ్‌కుమార్ యాదవ్, మోర్తాల రాంరాజ్, కందికొండ సురేష్, బోళ్ల రవీందర్, బిక్షపతి, శేషు, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# మావోయిస్టుల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ గుర్తింపు

అక్షరదర్బార్, సుక్మా: ఛత్తీస్‌గఢ్ దండకారణ్యంలో మంగళవారం భద్రతా దళాలు ప్రత్యేక ఆపరేషన్ చేపట్టి మావోయిస్టుల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకున్నాయి. సుక్మా జిల్లా గోంగూడ –కంచాల అడవుల్లో డిస్ట్రిక్ రిజర్వ్ గార్డ్ (డీఆర్జీ) బలగాలు కూంబింగ్ చేస్తూ మావోయిస్టుల ఆయుధ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని గుర్తించాయి. ఫ్యాక్టరీలో 17 రైఫిల్స్, కొన్ని రాకెట్ లాంచర్లు, ఆయుధాల తయారీ సామగ్రితో పాటు ఇతర పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనాన్ని ఎస్పీ కిరణ్ చవాన్ ధ్రువీకరించారు.

# మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: పోతుగల్లు వాగు నుండి ఎలాంటి అనుమతు లేకుండా అక్రమంగా ఇసుకను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను మొగుళ్ళపల్లి పోలీసులు మంగళవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు మొగుళ్ళపల్లి ఎస్సై బోరగల అశోక్ విలేకరులకు తెలిపారు, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మొగుళ్లపల్లి మండలం బద్దంపల్లి గ్రామానికి చెందిన కాశిరెడ్డి అశోక్. కొరిక్తాల గ్రామానికి చెందిన చిన్నబోయిన తిరుపతి, వాగొడ్డుపల్లి గ్రామానికి చెందిన గడ్డే సాయికుమార్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అశోక్ తెలిపారు.





# క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలి

- ఘనంగా 69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు
- ముఖ్యఅతిథిగా హాజరైన వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు

అక్షరదర్బార్, వెంకటాపూర్: విద్యార్థులు తమ ఎంచుకున్న క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజు అన్నారు. మంగళవారం పాలంపేట జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎంచుకున్న క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు. క్రీడలు శారీరక మానసిక దృఢత్వానికి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో క్రీడాకారులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# మద్యం షాపులను తరలించాలి

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల సమీపంలో ఉన్న వైన్స్, బెల్ట్ షాపులను అక్కడి నుంచి తరలించాలని చిట్యాల తహసీల్దార్ ఇమామ్ బాబా షేక్ కు మంగళవారం వీసీకే యూత్ రాష్ట్ర అధ్యక్షుడు అంబాల అనిల్ కుమార్, డీవైఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి భూక్యా నవీన్ వినతి పత్రం సమర్పించారు. అనంతరం వైన్స్, బెల్ట్ షాపుల వల్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మార్వోకు నాయకులు వివరించారు. స్పందించిన తహసీల్దార్ తగిన విధంగా చర్యలు చేపడతానని వారికి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో విద్యార్థులు విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

## రేపు మల్లంపల్లి కెనాల్ వద్ద

# ఎన్‌హెచ్ రోడ్డు మూసివేత

- ములుగు నుంచి వచ్చే భారీ వాహనాలు అబ్బాపూర్ మీదుగా.. చిన్న వాహనాలు భూపాల్ నగర్ మీదుగా వెళ్లాలి
- హనుమకొండ నుంచి వచ్చే భారీ వాహనాలు వయా పరకాల, చిన్న వాహనాలు శ్రీనగర్ మీదుగా రావాలి
- ఎన్ హెచ్ ఏఈ చైతన్య



అక్షరదర్బార్, ములుగుప్రతినిధి: మల్లంపల్లి సమీపంలోని ఎస్సారెస్పీ కెనాల్ వద్ద జాతీయ రహదారి (ఎన్హెచ్) బ్రిడ్జి నిర్మాణం సందర్భంగా బుధవారం ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జాతీయ రహదారిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు వాహనదారులు సహకరించాలని నేషనల్ హైవే ఏఈ చైతన్య మంగళవారం తెలిపారు. కెనాల్ వద్ద రోడ్డు నిర్మాణం చేపడుతున్న దృష్ట్యా వాహనాల రాకపోకలతో ఇబ్బందులు జరుగుతున్నందున ఒకరోజు బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ములుగు నుంచి హనుమకొండ వెళ్లే వాహనాలు, భారీ వాహనాలు అబ్బాపూర్ మీదుగా, చిన్న వాహనాలు భూపాల్ నగర్ మీదుగా వెళ్లాలని, హనుమకొండ నుంచి వచ్చే భారీ వాహనాలు గూడెప్పాడ్ వయా పరకాల మీదుగా, చిన్న వాహనాలు శ్రీనగర్ భూపాల్ నగర్ మీదుగా ములుగు వెళ్లాలని ఆయన తెలిపారు. వాహనదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ఫీజు బకాయిలు వెంటనే చెల్లించాలి

- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



అక్షర దర్బార్, నర్సంపేట: విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. అసెంబ్లీలో ఇచ్చిన హామీని నిలబెట్టడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రైవేటు విద్యాసంస్థలు చేపట్టిన బంద్‌కు బీసీ సంక్షేమ సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని డ్యాగల శ్రీనివాస్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కడారి సురేష్ యాదవ్, బోనగాని రవీందర్, మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, మోర్తాల రాంరాజ్ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా నాయకులు బోనగాని రవీందర్ పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, మోర్తాల రాంరాజ్, కందికొండ సురేష్, బోళ్ల రవీందర్, బిక్షపతి, శేషు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగుపాటుతో రైతు, దుక్కిటెద్దు మృతి

అక్షర దర్బార్, పరకాల: పరకాల మండలం పోచారం గ్రామంలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షం తీవ్ర విషాదానికి దారితీసింది. ఆకస్మికంగా కురిసిన వర్షం సమయంలో పిడుగు పడటంతో రైతు కోస మహిపాల్ రెడ్డి (49) మృతి చెందాడు. మహిపాల్ రెడ్డి తన వ్యవసాయ భూమిలో పనులు చేస్తుండగా వర్షం రావడంతో ఎద్దులను కట్టివేయడానికి వెళ్లినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆ సమయంలో ఒక్కసారిగా పిడుగు పడటంతో ఆయనతో పాటు ఒక దుక్కిటెద్దు కూడా అక్కడికక్కడే మృతి చెందాయి.ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడికి భార్య, ఒక కొడుకు ఉన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేయాలి

అక్షర దర్బార్, భూపాలపల్లి : బీసీ హక్కుల సాధన సమితి, బీసీ, ఎస్సీ, ఎస్టీ జాక్ ఆధ్వర్యంలో బీసీలకు 42% రిజర్వేషన్, కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. బీసీలకు పార్లమెంటులో చట్టం ద్వారా 42% రిజర్వేషన్ కల్పించాలని, బీసీ సబ్‌ప్లాన్ నిధులలో రూ.40 కోట్లు వెంటనే విడుదల చేయాలని, వర్గీకరణను అమలు చేయాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో BC JAC చైర్మన్ పైడిపల్లి రమేష్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల సంపత్, కో–కన్వీనర్ బీర్ల గట్టయ్య, కొత్తూరు రవీందర్, జూగా బుచ్చయ్య, కొండపల్లి ఇస్తారి, భాస్కరాచారి, ముక్కెర వెంకటస్వామి, మేకల రజిత, జంబోజు పద్మావతి, బత్తిని శంకర్, పోతర్ల మల్లికార్జున్, ఇటుకల రమేష్, గాలి సుధాకర్ యాదవ్, ఖండే రవి, మంద రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల్లో సృజనాత్మకతకు

# తోడ్పాటు అందించాలి

- ప్రభుత్వ పాఠశాలకు బెంచీల బహుకరణ
- ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్, జాదవపూర్ యూనివర్సిటీ అలుమ్ని అసోసియేషన్ ఆధ్వర్యంలో..



అక్షరదర్బార్, వెంకటాపూర్: విద్యార్థుల సృజనాత్మకత అభివృద్ధికి ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేయాలని 5వ బెటాలియన్ కమాండెంట్ బి. సీతారాం పిలుపునిచ్చారు. మంగళవారం వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలకు ప్రియనేస్తం చారిటబుల్ ట్రస్ట్, జాదవపూర్ యూనివర్సిటీ అల్యూమిని అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో రూ.50 వేల విలువైన డ్యూయల్ డెస్క్ బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ వ్యవస్థాపకుడు పింగళి నాగరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదలకు ఆరేళ్లుగా నిరంతర కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎస్సై రత్నాకర్, కలం ఫౌండేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ సర్వర్, సలేంద్రం, చైర్పర్సన్ కవిత, స్కూల్ కమిటీ అధ్యక్షులు యాదగిరి, శ్రీహరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**దుగ్గొండి, పరకాల సీఐలు సాయి రమణరెడ్డి, క్రాంతి కుమార్**



అక్షర దర్బార్, దుగ్గొండి /పరకాల: భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దుగ్గొండి రూరల్, పరకాల సీఐలు సాయి రమణరెడ్డి, క్రాంతికుమార్ సూచించారు. ఇప్పటికే పట్టణం, పరిసర ప్రాంతాల చెరువులు, కుంటలు నిండుకుండాలా ఉన్నాయని ఆయన తెలిపారు. వర్షాలు కొనసాగితే చెరువులు మత్తడి పోసే అవకాశం, వాగులు పొంగిపొర్లే పరిస్థితులు ఏర్పడవచ్చని హెచ్చరించారు.ఈ సందర్భంలో ప్రజలు మత్తడి, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని సీఐలు సూచించారు. రోడ్లపై ప్రయాణించే సమయంలో గుంతలు, నీటి మడుగులు గమనించాలని తెలిపారు. తడిసిన కరెంటు స్తంబాలు, ట్రాన్స్‌ఫార్మర్ల వద్దకు వెళ్లకూడదని, పాత మట్టి గోడల ఇళ్లలో నివసించే వారు జాగ్రత్తలు తీసుకుని సమీప బంధువుల ఇళ్లకు లేదా సురక్షిత ప్రదేశాలకు వెళ్లి ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు."అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రాకండి. ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనూ వెంటనే పోలీస్ కు సమాచారం అందించి డయల్ 100కు కాల్ చేయాలని వారు ప్రజలను కోరారు.

# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

**నల్లబెల్లి మండలం నాగరాజుపల్లిలో విషాదం**

అక్షర దర్బార్, నల్లబెల్లి : నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి గ్రామానికి చెందిన రైతు పిండి కొమురయ్య (56) అప్పుల భారాన్ని తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల ప్రకారం, నిన్న మధ్యాహ్నం పొలంలో 'ప్యారాక్వాట్' గడ్డి మందు తాగి పడిపోయిన కొమురయ్యను గ్రామస్తులు గుర్తించి నర్సంపేట ఏరియా హాస్పిటల్‌కి తరలించారు. అక్కడి నుంచి వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఈ రోజు తెల్లవారుజామున మరణించాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ ఘటనతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. రైతు కుటుంబానికి ప్రభుత్వం తగిన ఆర్థిక సాయం అందించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో మంగళవారం చెకుముకి టాలెంట్ టెస్ట్ పోస్టర్ను ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడమే చెకుముకి టాలెంట్ టెస్ట్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మండల కన్వీనర్ సూధం సాంబమూర్తి మాట్లాడుతూ, జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ పరీక్ష ద్వారా విద్యార్థుల్లో విజ్ఞాన కౌశల్యాలను ప్రోత్సహించడం లక్ష్యమని చెప్పారు. ఈనెల 7న, మండల స్థాయిలో 21న పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ప్రతినిధులు వేల్పుల రాజు రాధాకృష్ణ సూచించారు. కార్యక్రమంలో బొమ్మ రాజమౌళి, బుర్ర సదయ్య, కూచనపల్లి శ్రీనివాస్, సాంబారు రామనారాయణ, నీలిమ రెడ్డి, సరళ దేవి, విజయ లక్ష్మి, మోరిశెట్టి సుజాత, తుమ్మ మౌనిక, మురారి, కల్పన, గద్దం శంకర్, ఉస్మాన్ అలీ తదితరులు పాల్గొన్నారు.




# జూబ్లీహిల్స్ లో గండ్ర, పెద్ది ప్రచారం..

**మాగంటి సునీత గెలుపు కోసం ఇంటింటా ప్రచారం..**

అక్షర దర్బార్, భూపాలపల్లి : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోరుతూ భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి యూసుఫ్ గూడ డివిజన్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. పోటీ చేయడానికి అభ్యర్థి దొరక్క మజ్లిస్ పార్టీ నుండి పార్టీలోకి తీసుకుని నేర చరిత్ర కలిగిన వ్యక్తికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చిందని, ఒక్క వర్గం ఓట్ల కోసం ఒక చెల్లని వ్యక్తికి, గతంలో పోటీ చేసి ఓడిపోయిన వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చి మేము గెలుస్తున్నాం అని చెప్పుకోవడం సిగ్గుచేటని దుయ్యబట్టారు.





# అప్రకటిత విద్యుత్ కోతలు..

- అల్లాడుతున్న ప్రజలు
- కేసముద్రం మండల వ్యాప్తంగా నిరంతరాయంగా విద్యుత్ కోతలు
- కరెంట్ ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియక అయోమయం
- వ్యవసాయ సాగుకు కూడా అందని త్రీఫేస్ కరెంట్
- గ్రామాల్లో విద్యుత్ కోతలకి హద్దు అదుపులేదు

అక్షర దర్బార్, కేసముద్రం :మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల వ్యాప్తంగా విద్యుత్ కోతలు పెరగడంతో ప్రజలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం 24 గంటల కరెంట్ అందిస్తున్నామని చెప్పినా, వాస్తవంగా గ్రామాల్లో రోజు పలు మార్లు కరెంట్ నిలిపివేస్తున్నారు.ఇంటి వద్ద పెద్దలు, పిల్లలు వేడి తాళలేక ఇబ్బంది పడుతుండగా, రైతులు త్రీఫేస్ కరెంట్ రాక బోర్లు నడపలేక పంటలకు నీరు పెట్టలేక ఆవేదన చెందుతున్నారు. పత్తి, మిరప వంటి పంటలు ఎండిపోతున్నాయని రైతులు తెలిపారు.విద్యుత్ శాఖ అధికారులు స్పష్టమైన సమాధానాలు ఇవ్వకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. రికార్డుల్లో 24 గంటల కరెంట్ అందిస్తున్నట్టు చూపిస్తున్నా, వాస్తవంగా అది కాగితాలపై మాత్రమే ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.విపక్షాలు "కాంగ్రెస్ కోతల సర్కార్" అంటూ విమర్శించాయి. గత బీఆర్ఎస్ పాలనలో లేని కోతలు ఇప్పుడు ఎందుకు వస్తున్నాయంటూ ప్రశ్నించాయి. సాగు సీజన్ దృష్ట్యా త్రీఫేస్ కరెంట్ నిరంతరాయంగా అందించాలంటూ ప్రజలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



# నకిలీ విత్తనాలపై ఏడిఏకు ఫిర్యాదు

- పేరు లేని కంపెనీ విత్తనాలు కొనొద్దు
- రైతు రక్షణ సమితి హెచ్చరిక



అక్షర దర్బార్, పరకాల: జిల్లాలో రైతులు నకిలీ విత్తనాలకు బలికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వరికెల కిషన్ రావు పిలుపునిచ్చారు. పరకాల వ్యవసాయ అభివృద్ధి అధికారి (ఏడీఏ) జగదీష్ రెడ్డికి మంగళవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటీవల కొన్ని పేరు లేని కంపెనీలకు చెందిన దళారీలు గ్రామాలకు చేరుకుని అధిక దిగుబడులు వస్తాయని చెబుతూ రైతులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కంపెనీలకు ప్రభుత్వ అనుమతి, రిజిస్ట్రేషన్ లేకుండానే రైతులకు విత్తనాలు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. "ఇలాంటి విత్తనాలు వాడితే రైతులు తీవ్ర ఆర్థిక నష్టాలు చవిచూడవలసి వస్తుంది. కాబట్టి రైతులు ప్రభుత్వ గుర్తింపు ఉన్న కంపెనీల విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలి. అవసరమైతే ముందస్తు ఒప్పందాల ద్వారా పంట సాగు చేయాలి," అని కిషన్ రావు సూచించారు.తుఫాను కారణంగా ఇప్పటికే పంటలు నష్టపోయిన రైతులు మళ్లీ మొక్కజొన్న పంట సాగు చేసేందుకు సిద్ధమవుతున్న తరుణంలో, నకిలీ విత్తనాలు అందితే పరిస్థితి మరింత దయనీయమవుతుందని ఆయన హెచ్చరించారు.జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రతి మండలంలో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు పూర్తి సమాచారం అందించాలని సమితి అధికారులు ఏడీఏను కోరారు. కార్యక్రమంలో నాగూర్ల రాజేష్, మోకిడే మోహన్ రావు, బాసిడి బాపూరావు, జంకు జువ్వ రవి,తదితరులు పాల్గొన్నారు.

# నవోదయ'కు నవతేజ్ ఎంపిక



అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండలంలో పర్లపెల్లి ఎస్సి విద్యాలయంలో చదువుతున్న మోరే నవతేజ్ ఎనిమిదో తరగతిలో నవోదయ సీటు కు ఎంపిక అయినట్లు పాఠశాల కరస్పాండెంట్ మోరె రవీందర్ రెడ్డి డైరెక్టర్ గుండారపు రాజు తెలిపారు ఈ సంవత్సరం నవోదయ లో ఏడవ తరగతిలో మనస్విని ఎనిమిదవ తరగతిలో గొర్రె నాగ తన్వితకు నవోదయ సీటు సాధించినట్లు తెలిపారు ఈ సందర్భంగా నవోదయ సీటు సాధించిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు మాదరవేణి అశోక్ మాముసూరు రమేష్ నాగలక్ష్మి శ్రీలత ప్రవళిక ప్రణీత సంధ్య తదితరులు అభినందించారు



# సీసీఐ నిబంధనలు సరిచేయాలి

- 20 శాతం తేమ ఉన్నా పత్తి కొనుగోలు చేయాలి
- రైతులపై కేంద్రానిది కపట ప్రేమ
- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుచ్చిరెడ్డి

అక్షర దర్బార్ శాయంపేట : సీసీఐ కేంద్రాలలో కొనుగోళ్లలో పరిమితి లేకుండా రైతు ఎంత పత్తి పండిస్తే అంత పంటకు మద్దతు ధరతో కొనుగోలు చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో కలిసి మాట్లాడుతూ... సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పత్తి కొనుగోలు ఒక రైతుకు ఎకరాకు 12 క్వింటాళ్ల నుండి 7 క్వింటాలకు కుదించడం విడ్డూరంగా ఉందని అన్నారు.ఒక ఎకరానికి 10 క్వింటాళ్ల పత్తి పండిస్తే 7 క్వింటాళ్ల కొనుగోలు చేస్తే మిగతా 3 క్వింటాళ్ల కోసం దళారులను ఆశ్రయించడం వల్ల రైతు ఆర్థికంగా నష్టపోతాడని తెలిపారు.అధిక వర్షాలతో రైతులు ఇబ్బందులలో ఉన్నారని, రైతును ఆర్థికంగా నష్టపోయే పరిస్థితి తీసుకురావద్దని సూచించారు. అలాగే 12 శాతం తేమ కాకుండా వర్షాభావ పరిస్థితుల వల్ల 20 శాతం తేమ ఉన్న మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు మారపెల్లి రవీందర్,చిందం రవి,మారపెల్లి వరదరాజు, రంగు బాబు,అంకేశ్వరపు కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్
- మాకులచెరువు, కట్ట ఆధునీకరణ, సుందరీకరణ పనులు పరిశీలన



అక్షరదర్బార్, మరిపెడ: మంగళవారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ మరిపెడ మండల మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్, ప్రాథమిక మండల పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పట్టణంలోని మాకుల చెరువు ఆధునీకరణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పట్టణ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ ముందుకు వెళుతుందని అందులో భాగంగానే మరిపెడ పట్టణంలోని మాకులచెరువు అభివృద్ధి పనులు నిమిత్తం సుమారు రెండు కోట్ల నిధులతో సుందరీకరణ పనులు చేపట్టడం జరిగిందని ఆ యొక్క పనులను వెంటనే పూర్తి చేసి పట్టణ అభివృద్ధికి ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు సూచించారు. అన్ని విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలకు హెల్త్, ఎడ్యుకేషన్, న్యూట్రిషన్, సానిటేషన్లపై ప్రత్యేక దృష్టి సారించి, విద్యార్థిని విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ వైద్య పరీక్షలు షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని, అత్యాధునిక పరిజ్ఞానంతో విద్యా బోధనలు ప్రతి సబ్జెక్టు పై పట్టు సాధించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు సూచించారు. అంగన్వాడీ కేంద్రాలలో ప్రభుత్వం అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని నెలవారి షెడ్యూల్ ప్రకారం ప్రతి ఒక్కరికి అందించాలని చిన్న పిల్లలకు అర్థమయ్యే విధంగా విద్యను అందించాలని, కేంద్రం పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు సామ్, మామ్, ఆరోగ్య వివరాలను నిత్యం క్షేత్రస్థాయిలో గమనిస్తూ వారికి కావలసిన విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.విద్యార్థుల యొక్క విద్యాసామర్థ్యాలను స్వయంగా కలెక్టర్ పిల్లలను అడిగి తెలుసుకున్నారు.జిల్లా ప్రజా పరిషత్, మండల ప్రజా పరిషత్, పాఠశాలలు, ట్రైబల్ వెల్ఫేర్, అంగన్వాడీ కేంద్రాలలోని కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, టాయిలెట్స్ స్టడీ రూమ్స్ తరగతి గదులు స్టోర్ రూమ్ పరిసరాలను పరిశీలించి తగు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ క్రిష్ణవేణి, మున్సిపల్ కమిషనర్ ఆర్. విజయానంద్, సంబంధిత సిబ్బంది ఉన్నారు.



# బీఆర్ఎస్ దే విజయం

- సెటిలర్ల మద్దతు గులాబీ పార్టీకే
- ఎస్ఏఎస్ సర్వేలో కారుదే హవా
- 4,690 శాంపిల్లను విశ్లేషించిన సంస్థ




అక్షరదర్బార్, హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా చర్చ జరుగుతోంది. పోలింగ్ సమీపిస్తున్నవేళ మూడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బీఆర్ ఎస్ , బీజేపీ పోటాపోటీగా ప్రచారం నిర్వహిస్తున్నాయి. గెలుపే లక్ష్యంగా తమ ప్రచారాన్ని కొనసాగిస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఏ పార్టీని విజయం వరిస్తుందా? అన్న చర్చ సర్వత్రా నడుస్తుంది. హైదరాబాద్‌కు చెందిన ఎస్ఏఎస్ గ్రూప్ నిర్వహించిన సర్వేలో ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవబోతుందని వెల్లడైంది. సెటిలర్ల మద్దతు కారుకే ఉంటుందని సర్వే వెల్లడించింది. అందుకు సంబంధించిన వివరాలను సంస్థ వెల్లడించింది. నియోజకవర్గంలోని ఏడు డివిజన్లలో అక్టోబర్ 27 నుంచి ఈ నెల 3వ తేదీ వరకు సర్వే నిర్వహించినట్లు పేర్కొంది. ఎర్రగడ్డలో 760, షేక్‌పేటలో 780, యూసుఫ్‌గూడలో 520, వెంగళ్రావ్ నగర్‌లో 550, బోరబండలో 790, రెహమత్ నగర్‌లో 780, శ్రీనగర్ కాలనీలో 510 శాంపిల్లను సేకరించి.. మొత్తంగా 4690 శాంపిల్లను సేకరించి విశ్లేషించింది.

**- సర్వే ఇలా**

మహిళా, పురుష ఓటర్లకు సమ ప్రాధాన్యం ఇచ్చామని, వారి వారి అభిప్రాయాలను పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపింది. ఏజ్ గ్రూప్స్, జెండర్, కులం, మతం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, దినసరి కూలీలు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పారిశ్రామిక రంగంలో ఉన్నవారి నుంచి అభిప్రాయాలను సేకరించి.. ఓటర్ల మనోగతాన్ని విశ్లేషించినట్లు పేర్కొంది. ప్రధానంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై ఓటర్లను ప్రశ్నించి, వారి అభిప్రాయాలను సేకరించి విశ్లేషించినట్లు సంస్థ తెలిపింది.

# మళ్లీ వర్షాలు..

- వరంగల్ నగరంలో కుండపోత
- బుధ, గురువారాల్లోనూ వర్ష సూచన
- హైదరాబాద్ వాతావరణశాఖ హెచ్చరికలు

అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణలో మూడురోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని మంగళవారం హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతంలో సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుందని తెలిపింది. ఆవర్తనం వల్ల మంగళవారం మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచాయి. వరంగల్ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. అరగంట పాటు కుండపోత వర్షం కురిసింది. ఎనుమాముల మార్కెట్‌లో రైతులు విక్రయాలకు తీసుకొచ్చిన పత్తి, మొక్కజొన్న తడిసింది. అలాగే జనగామ జిల్లా స్టేషన్ ఘన్‌పూర్, లింగాల ఘన్‌పూర్, తరిగొప్పుల, నర్మెట్ల, బచ్చన్నపేట మండలాల్లోనూ వర్షం కురిసింది. అలాగే బుధ, గురువారాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లాలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# తహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో తనిఖీ




అక్షర దర్బార్, మొగుళ్లపల్లి: మొగుళ్లపల్లి మండల రెవెన్యూ కార్యాలయాన్ని భూపాలపల్లి రెవిన్యూ డివిజన్ అధికారి ఎన్ రవి మంగళవారం సందర్శించారు. రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను మరియు సాదా బైనామాలపై స్థానిక తాహసిల్దారును అడిగి తెలుసుకున్నారు రైతులకు సంబంధించిన ఫిర్యాదులను వెనువెంటనే పరిష్కరించాలని స్థానిక అధికారులకు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో మొగుళ్లపల్లి తాహసిల్దార్ తో పాటు ఆర్ఐ రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# కోటగుళ్లలో విదేశీయుల సందడి

**- స్వామివారికి ప్రత్యేక పూజలు**



అక్షరదర్బార్, గణపురం: కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో మంగళవారం ఫ్రాన్స్ దేశస్తులు సందడి చేశారు. ఫ్రాన్స్ దేశానికి చెందిన ఎరిఫ్, ఎలిక్ లు ఆలయాన్ని సందర్శించారు. మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ పరిసరాలను ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. కోటగుళ్ల చరిత్రను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజును అడిగి తెలుసుకున్నారు. ఆలయ నిర్మాణం అద్భుతమని కొనియాడారు.



# తిరస్కరించకుండా కొనాలి

- పత్తి రైతులకు ఇబ్బంది కలగొద్దు

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

అక్షరదర్బార్, జనగామ: పత్తి విక్రయించడానికి వచ్చే రైతులను జిన్నింగ్ మిల్లుల యాజమాన్యం, సీసీఐ అధికారులు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయొద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. పత్తి కొనుగోలుపై వ్యవసాయ, మార్కెటింగ్, జిన్నింగ్ మిల్లుల యాజమాన్యంతో కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో మంగళవారం కలెక్టర్ రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, నాణ్యత పేరిట తిరస్కరించకుండా కొనుగోలు చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు కలగకుండా, తేమ శాతం వంటి కారణాలతో వారి పత్తిని కొనుగోలు చేయకుండా, ఇబ్బందులకు గురి కాకుండా తగువిధంగా చర్యలు తీసుకోవాలని జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాన్ని, మార్కెటింగ్, వ్యవసాయ శాఖ, సీసీఐ అధికారులకు తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బెన్షలోమ్, డీసీపీ రాజామహేంద్ర నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి నరేంద్ర, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంబికా సోని, జిల్లా ఫైర్ అధికారి, విద్యుత్ శాఖ అధికారి, సీసీఐ అధికారి, మార్కెట్ కమిటీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# యువతిని బ్లాక్ మెయిల్ చేసిన వ్యక్తి అరెస్టు

అక్షర దర్బార్, పరకాల: దామెర పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు వివరాలు వెల్లడించారు. ఆత్మకూరు మండలం అక్కెంపేట గ్రామానికి చెందిన కక్కెర్ల అనిల్ కుమార్ దామెర మండల కేంద్రానికి చెందిన ఓ యువతిని ఆన్లైన్ లో పరిచయం చేసుకున్నాడు.అనంతరం మెసేజెస్ పంపుతూ యువతి ఫోటోలు ఆన్లైన్ ద్వారా తీసుకుని యువతిని డబ్బులు ఇవ్వాలంటూ బ్లాక్ మెయిల్ చేశాడు. దీంతో యువతి రూ.50 వేలు ఆన్లైన్ ద్వారా పంపించగా, తిరిగి డబ్బులు కావాలంటూ ఇవ్వకుంటే యువతి చిత్రాలను సోషల్ మీడియాలో పెడతానని అంటూ బెదిరించాడు. దీంతో విసిగిపోయిన యువతి ఫిర్యాదు చేయగా దామెర పోలీసులు కేసు నమోదు చేసి, కక్కెర్ల అనిల్ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పరకాల రూరల్ సీఐ రంజిత్ రావు తెలిపారు.వీరి వెంట ఎస్సై కొంక అశోక్ ఉన్నారు.






# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

**మీ నమ్మకమే మా బలం!**


Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915